Name of the Publication: Surya

Date: 09.11.2014

Page No: 05

Edition: Hyderabad (Maheshwaram)

Headline: Corporate organization should do CSR activities

# కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కార్పోరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకుసాగినప్పుడే సమాజం పురోభివృద్ధి సాధిస్తుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అప్పుడే సామాన్య ప్రజల ఆరోగ్యం, జీవన శైలి వృద్ధి చెందడానికి దోహదపడుతుందన్నారు. రక్తదానం, హెల్త్ క్యాంపులను శనివారం నాడిక్కడ హైదరాబాద్ నగర శివారులోని తుమ్మలూరు గ్రామంలో ప్రారంభించారు. ప్రీమియం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హౌసింగ్ డెవలప్‌మెంట్ కంపెనీ మాక్ ప్రాజెక్టు తుమ్మలూరులో నిర్వహించిన రక్తదాన, ఆరోగ్య క్యాంపును మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. రెడ్ క్రాస్ సొసైటీ, అపోలో హాస్పిటల్స్ సహకారంతో బన్యన్ ట్రీ రిట్రీట్ తమ్మలూరు గ్రామంలో ఆరోగ్యక్యాంపును నిర్వహించడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మాక్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ మిర్ నాసిర్ అలీఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

